# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 20 అక్టోబర్ 2024


# ప్రజల గుమ్మం వద్దకు
# న్యాయ సేవను తీసుకెళ్లాలి








- పేదవాళ్లకు సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు
- కొత్త చట్టాలు తీసుకురావడం ప్రజలకు చాలా మంచిది.
- మెదక్ జిల్లా న్యాయస్థానాల పనితీరు బేస్ హై కోర్ట్ జడ్జి
- జస్టిస్ విజయసేనా రెడ్డి కితాబు
- అత్యున్నత న్యాయ సేవలు అందించడంలో మెదక్ జిల్లా జడ్జి శ్రీ: గౌటీ లక్ష్మి శారద, పనితీరు అందరికీ ఆదర్శం
- జీవితంలో పైకి రావాలంటే కక్షలు కార్పన్యాలతో కాకుండా ప్రశాంతమైన జీవితం ప్రజలు అలవాటు చేసుకోవాలి
- మెదక్ జిల్లా పర్యటన ఎంతో సంతృప్తినిచ్చింది హైకోర్టు జడ్జి శ్రీ గౌ: జస్టిస్ విజయ్ సేనా రెడ్డి
- మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలం హైకోర్టు జడ్జి గౌ: జస్టిస్ విజయ సేనా రెడ్డి నూతన కోర్టు
- కాంప్లెక్స్ ప్రారంభోత్సవంఘనంగా స్వాగతం పలికిన- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పీ
- ఉదయ్ కుమార్, న్యాయమూర్తి రీటా లాల్ చంద్ హైకోర్టు జడ్జి విజయసాయి రెడ్డి వారికిజిల్లా జడ్జి లక్ష్మి శారద,,
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ శాలువాలు మెమొంటోలతో సత్కరించారు.

మిగతా 4లో

## పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మెదక్ మెగా న్యూస్ ప్రతినిధి...రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అల్లాదుర్గ్ పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలించారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం పీ.హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో
## కోర్టు సేవలు




మిగతా 5లో

# నర్మెటలో ఆయిల్ పామ్ రైతు సదస్సు

**- బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు - ఇరువర్గాల మధ్య డీ అంటే డీ**



మేజర్ న్యూస్,నంగునూర్: నంగునూరు మండలం నర్మెట్ట గ్రామ శివారులో ఆయిల్ పామ్ కర్మాగారంలో రైతుల కోసం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సు కు సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతున్నారని తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పేట శంకర్ తన అనుచరులతో నర్మెట్ట గ్రామానికి చేరుకొని సదస్సుకు వెళ్లే బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉ న్నప్పటికీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ , అలాగే జిల్లా మంత్రులకు సమాచారం ఇవ్వకుండానే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వద్ద రైతు సదస్సు ఏర్పాటు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు బిఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటూ హరీష్ రావు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అటు కాంగ్రెస్, రేవంత్ డౌన్డౌన్ అంటూ బిఆర్ఎస్ నాయకుల నినాదాలతో ఓరి ఎత్తించారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట ఏసీపీ లు మధు, అడ్మిన్ మల్లారెడ్డి నేతృత్వంలోని పోలీసు బలగాలు అక్కడికి చేరుకొని నిర ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగకుండా అడ్డుకున్నారు. అయినప్పటికీ ఇరు వర్గాల వాగ్వాదంతో నర్మెట్ట చౌరస్తా ఉద్రిక్తతగా మారింది. రైతుల కోసం ఏర్పాటు చేసిన సదస్సులను అధికార పార్టీ నాయకులు అడ్డుకోవడంలో ఆంతర్యం ఏమిటని బి ఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తూ వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు గంటల పాటు గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడడంతో పోలీసులు రూరల్ సీఐ శ్రీను ఆధ్వర్యంలో చర్చలు జరిపారు. దీంతో కేవలం రైతులు మాత్రమే సదస్సుకు వెళ్లాలి తప్ప బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు వెళ్తే ఊరుకునే ప్రసక్తి లేదని కాంగ్రెస్ నాయకులు మొండి కేశారు. బిఆర్ఎస్ నాయకులు అందరికీ ఆయిల్ ఫామ్ తోటలు ఉన్నాయని తమ అవగాహన సదస్సుకు తాము ఎందుకు వెళ్లకూడదని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఆయిల్ పామ్ అధికారుల నుంచి పోలీసులు లిస్టు తెప్పించి లిస్టు ప్రకారం రైతులనిబ్బదస్సుకు పంపడంతో వివాదం సర్దుమనిగింది. వివాదం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హరీష్ రావు సమావేశానికి గైరాజరయ్యారు...

**ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..**

అనంతరం కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలికి వ్యతిరేకంగా, రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నర్మట ప్రధాన చౌరస్తాలో ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులకు వచ్చే వానకాలం నుంచి రైతుబంధు ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం గత ప్రభుత్వం రైతుబంధు , పెట్టుబడి సాయం చేసి అనేకమందిని ఆదుకొందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది రాక్షస పాలనని విమర్శించారు. ఫోటో కాల్ ప్రకారం సిద్దిపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా హరీశ్ రావు ఎక్కడికైనా వెళ్లొచ్చు అన్న విషయం గ్రహించాలన్నారు. ఆర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న హరీశ్ రావులవును విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సారయ్య, కిష్టారెడ్డి, సొసైటీ చైర్మన్లు రమేష్ గౌడ్ మహిపాల్ రెడ్డి రవీందర్,అజీద్, రవీందర్ రెడ్డి,నారాయణ,రాము, తదితరులు పాల్గొన్నారు

# రైతు వ్యతిరేక రేవంత్ ప్రభుత్వం

**- వానాకాలం రైతుబంధు వేయలేమన్న వ్యాఖ్యలపై నిరసన..!**
**- గజ్వేల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం**



గజ్వేల్ మేజర్ న్యూస్ :వానాకాలం రైతుభరోసా వేయడం సాధ్యం కాదని మాట్లాడిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలకు నిరసనగా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోతున్నా మ్యానిఫెస్టోలో చెప్పిన ఏ పథకాన్ని సరైన రీతిలో ఆమలు చేయడం లేదన్నారు. రైతును అప్పుల ఊభిలోంచి బయటకు తీసుకువచ్చి రాజును చేయాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన రైతుబంధు పథకానికి మేము అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరుతో ప్రతీ పంట కాలానికి 7500రూపాయలు సంవత్సరానికి 15వేల రూపాయలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ ఇచ్చిన 5వేల రూపాయలను కూడా ఇవ్వమని చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. డిసెంబర్ 9వ తారీకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమలు చేస్తామని చెప్పిన ఋణ మాఫీ సగంలోనే ఆగిపోయిందని విమర్శించారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇస్తామని, రైతు కూలీలకు 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఆపద మొక్కులు మొక్కిన రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నిటిని ఎగవేసి రైతాంగాన్ని మోసం చేస్తుందని అన్నారు. వడ్లకు రూ. 500 ల బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు తీరా పంట పండినాక సన్న వడ్లకే ఇస్తామని మాట మార్చడం విడ్డూరం అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ని దిగజార్చి ఒక వైపు అప్పుల ఊభి లోకి నెట్టి మరోపక్క మూసి సుందరీకరణ పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని లూటి చేసే ఆలోచన చేస్తుందని మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం మూసి సుందరీకరణకు క్షా యాభై వేల కోట్లు ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నించారు. వెంటనే వానాకాలం రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేని పక్షంలో రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియోద్దీన్, ఎంపీటీసీల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం, బిఅరెస్ పార్టీ మండల అధ్యక్షులు బెండె మధు, కృష్ణా గౌడ్, నాయకులు బయ్యారం శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, బొగ్గుల చందు, గుంటుకు రాజు, రఘుపతి రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, కనకయ్య, రమేష్, అహ్మద్, ఉమర్, సంతోష్ రెడ్డి, బీరప్ప, కళ్యాణ్ కర్ శ్రీనివాస్, నరేష్, హన్మంత్ రెడ్డి మురళి, బాల్ రాజు , మాధవ రెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు

# జోనల్ కమిషనర్ కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్: గచ్చిబౌలి లో ఉన్న జోనల్ కమీషనర్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి డివిజన్ అభివృద్ధి కొరకు రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఎలక్ట్రిసిటీ ఎడి నాగరాజు,ఏఈ సంజీవ రావు తో కలిసి సమావేశం అయి రామచంద్రాపురంలో కరెంటు సమస్య తీవ్రంగా ఉంది అని ప్రభుత్వం ద్వారా సబ్ స్టేషన్ కొరకు నిధులు మంజూరు అయి ఉన్నాయి అని కావున సబ్ స్టేషన్ నిర్మించడానికి తగిన ప్రభుత్వం స్థలం కేటాయించాలి అని కార్పొరేటర్ గారు వినతపత్రం ఇవ్వడం జరిగింది. ఉన్నత అధికారులతో మాట్లాడి రెండు డివిషన్లో ప్రభుత్వ స్థలం చూసి కేటాయిస్తాం అని హామీ ఇచ్చిన కార్పొరేటర్. అలాగే రామచంద్రపురం దివాసిన్ అందాకారంతో ఉంటుంది అని స్ట్రీట్ లైట్స్ కొరత తీవ్రంగా ఉంది అని చీకటిలో చాల అసాంఘిక



కార్యక్రమాలు జరుగుతున్నాయి అని తగిన స్ట్రీట్ లైట్స్ మంజూరు చెయ్యమని కోరిన కార్పొరేటర్. అలాగే రామచంద్రపురం డివిషన్లో పలు సీసీ రోడ్ ల కొరకు నిధులు మంజూరు చెయ్యమని కోరడం జరిగింది.

## విద్యార్థులు చట్టాలపై అవగాహనా కాలిగి ఉండాలి

**జోగిపేట మున్సిప్ కోర్ట్ న్యాయ మూర్తి ధనలక్ష్మి**



అందోల్ మేజర్ న్యూస్ : విద్యార్థి, విద్యార్థినిలందరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జోగిపేట మున్సిప్ కోర్ట్ న్యాయ మూర్తి ధనలక్ష్మి సూచించారు. చౌటకూరు గ్రామంలోని ప్రాధమిక ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ముఖ్యంగా పోక్సో యాక్ట్ ను తప్పకుండా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు గురైనప్పుడు మీరు వెంటనే అప్రమత్తమై అరవడం మరియు పేరెంట్స్ గాని ఉ పాధ్యాయులకు గాని వెంటనే తెలుపగలరని వివరించారు. అందులో భాగంగానే పిల్లలపై అత్యాచారాలు సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను వివరించారు. 18 ఏళ్లు నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, మంచి గోల్ను అలవర్చుకొని దాన్ని కృషి, క్రమశిక్షణతో సాధించి తమకు తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కృష్ణారెడ్డి ఎంఈఓ కం హెడ్మాస్టర్ గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఏడుపాయల వన దుర్గామాత సేవలో

**తెలంగాణ హైకోర్టు జడ్జి విజయ్ సేన్ రెడ్డి**



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదు-ర్గమాతను తెలంగాణ హైకోర్టు జడ్జి విజయ్ సేన్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ముందుగా హరిత గెస్ట్ హౌస్ చేరుకున్న హైకోర్టు జడ్జికి మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. పోలీసు సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆలయ సిబ్బంది అర్చకులు పూర్వకుంభంతో ఘన స్వాగతం పలికారు. విజయ్ సేన్ రెడ్డి దుర్గామాతకు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం మెఘ్యా నాయక్ తాండా గ్రామానికి చెందిన శ్రీయన్ష్ నాయక్ తండ్రి సంతోష్ రాంధన్ కి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిది ద్వారా 9,000/- మంజూరు చేయించారు మరియు మిగ్య నాయక్ తండ కు చెందిన నేనవత్ భిమ్ని నాయక్ తండ్రి దేవుల నాయక్ కి18,000/- హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి హాయ్ నిధి ద్వారా చెక్కులను బాధితులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ జడ్పీటీసీ రవీందర్ నాయక్ ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్ ముజమిల్ వైస్ ఎంపీపీ సాయి రెడ్డీ తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర చారీ తాజా మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్ తాజా మాజీ సర్పంచ్ గంగారం తాజా మాజీ ఉప సర్పంచ్ రాంచందర్ రావు మాజీ ఎంపీటీసీ మానిక్ రెడ్డి సత్యనారాయణ గౌడ్ భాస్కర్ గౌడ్ మక్బూల్ తదితరుల పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు చేసుకోవాలి



తూప్రాన్, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు చేసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. తూప్రాన్ జెడ్పీహెచ్ లో ఉపాధ్యాయులకు ఓటరు నమోదు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉ పాధ్యాయులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు .

# తప్పులను కప్పిపుచ్చుకోవడానికే బి ఆర్ ఎస్ నాటకాలు

**- సీఎం రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి - హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వము అమలు చేస్తుంది**

**- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: 10 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలను ఇవ్వకుండా మోసం చేశారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఆయన శనివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ 10 సంవత్సరాలలో అన్ని వర్గాలను కెసిఆర్ మోసం చేశారని ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. నిరుద్యోగులు కష్టపడి చదివితే కేసీఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకులు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తులను నట్టేట ముంచారు అని అన్నారు. ప్రభుత్వంలోకి మరోసారి రావాలని ఉద్దేశంతో అందరి ఫోన్లు టాపింగ్ చేసి నీచమైన రాజకీయానికి పాల్పడ్డాడని అన్నారు. త్వరలోనే పేపర్ లీకులు ఫోన్ ట్యాపింగ్ లో బీఆర్ఎస్ బడా నేతలు జైలుకు వెళ్లడం ఖాయం అని అన్నారు. 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని లక్షల కోట్లకు పైగా దోచుకుతిన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్న రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అని అన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ లాగ అబద్ధాలు చెప్పి అధికారంలోకి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తుందని అన్నారు. అన్ని వర్గాల వారు బీఆర్ఎస్ అబద్ధపు మాటలు నమ్మవద్దు అని అన్నారు. 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లో చేస్తే ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శించడం తగదు అని అన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పట్టణ కార్యదర్శి కేదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ యువజన నాయకులు నవాజ్ మహేష్ ఫయాజ్ అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మద్దూర్/మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అధికారులను డిమాండ్ చేశారు. శనివారం మద్దూరు మండలంలోని సలాక్ పూర్ గ్రామంలో మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఆలేటి యాదగిరి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో పోసి 15 రోజులు గడుస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో వర్షాల కారణంగా తడిసి ముద్దాయితున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అని వాపోయారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కాంటాలు నిర్వహించాలని లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, మండల కమిటీ



సభ్యులు ఎండి షఫీ, తరిగొప్పుల మల్లయ్య, ఆదిమల్ల చంద్రయ్య శవల్ల శంకర్, పెళ్లి మైపాల్, శెట్టి బీరయ్య, దయ్యాల, కనకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిరానికి విరాళం అందించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునర్నిర్మాణంలో భాగంగా మందిర నిర్మాణానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య తనవంతుగా 151000/-(లక్ష యాభై ఒక్క వేల రూపాయలు) చందాను రాయడం జరిగింది, ఇందులో భాగంగా ముందు లక్ష రూపాయలు అందించి, ఆలయ పునఃప్రారంభ మహోత్సవం సందర్భంగా శనివారం నాడు హనుమంతుడిని దర్శించుకుని మిగతా 51,000/- వేల రూపాయల చందా డబ్బులను ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అందించారు ఈయొక్క కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, లక్ష్మణ్ తుకారం తదితరులు ఉన్నారు

## కొమ్మూరి సహకారంతోనే బ్రిడ్జి నిర్మాణం

**- బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి**

**- నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

చేర్యాల ,మేజర్ న్యూస్: కొమ్మూరి సహకారంతోనే బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సూచించారు. శనివారం రోజున కడవేరుగు లో లెవెల్ వంతెన నిర్మాణం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. చేర్యాల మండలంలోని కడవేరుగు ప్రాంతంలోని ఐదు గ్రామాల చిరకాల స్వప్నం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి పట్టుదలతో మంత్రి కొండ సురేఖ అండతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి భూమి పూజలకే పరిమితమై కమిషన్ల కక్కుర్తి తో కాలయాపన చేసి బ్రిడ్జి నిర్మాణం చేయలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో డీసీసీ అధ్యక్షులు, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ సహకారంతో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయం చేస్తూ అధికారంలో ఉన్నప్పుడు చేయని పని అధికారం పోయిన తర్వాత మేమే చేపిస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పది నెలల కాలంలోనే శరవేగంగా పనులు నడుస్తూ నిర్మాణం సాగుతుందని



తెలిపారు. రాజకీయంగా ప్రజలు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులను చీకొడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉండి ప్రజల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా కొమ్మురి ప్రతాపరెడ్డి పని చేస్తున్నారని, బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మంత్రి కొండాసురేఖ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కొమురవేల్లి దేవస్థాన డైరెక్టర్ తాళ్లపల్లి రమేష్, మండల నాయకులు ఆరుట్ల వినిత్, దొంగల లింగారెడ్డి, జింకల మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాగోతం బాల చంద్రం, పోతిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు కోట వెంకట స్వామి, రాజపేట గ్రామ అధ్యక్షుడు డేవిడ్, నాగపూరి గ్రామ అధ్యక్షుడు బాబు, శభాష్ గూడెం అధ్యక్షుడు జానీ, మూడు గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



గుమ్మడిదల మేజర్ న్యూస్:అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలోని మంబాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంబాపూర్ గ్రామంలో నివసించే పల్లపు రాజు (35) రెండో భార్యతో కలిసి కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. మొదటి భార్యతో గొడవపడి విడాకులు తీసుకున్నాడు. తరచూ కుటుంబంతో గొడవల కారణంగా పెద్దల సమక్షంలో పంచాయతీ కూడా పెట్టారు. కాగా తీవ్ర మనస్తాపం చెందిన రాజు బలవన్మరణానికి పాల్పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పెద్ద శంకరంపేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వనందుకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు భరోసా ద్వారా నిధులను అమలు చేయాలని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జంగం రాఘవులు సురేష్ గౌడ్ వెంకటరెడ్డి.. మాణిక్ రెడ్డి . శంకర్ గౌడ్ కోణం అంజయ్య.. ఆయా గ్రామాల వి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అనుమానాస్పద స్థితిలో పరిశ్రమ ఉద్యోగ మృతి

## గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఘటన



జిన్నారం మేజర్ న్యూస్:పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన గడ్డపోతారం పారిశ్రామిక వాడలో చోటుచేసుకుంది. జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని సెల్ మార్ ల్యాబ్ పరిశ్రమలో భద్రాచలం కు చెందిన పి.రాజేష్ కుమార్ (31) విద్యుత్ విభాగంలో విధులు నిర్వహించేవాడు. కాగా అనుమానాస్పద స్థితిలో బ్రయిన్ ట్యాంక్ లో పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. కాగా పారిశ్రామిక వాడను ఈ ఘటన ఉలిక్కిపడేలా చేసింది.

## వైభవంగా దేవిదేవతల విగ్రహాల ఊరేగింపు మహోత్సవం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభం మహోత్సవంలో భాగంగా శనివారం నాడు హనుమంతుడికి అభిషేకం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులందరూ భక్తిశ్రద్ధలతో భజన చేసుకుంటూ, పురవిధులగుండా దేవిదేవతల విగ్రహాల ఊరేగింపు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, అలాగే ఆలయ సన్నిధిలో అర్చకుల ద్వారా మంటప ప్రవేశం పుణ్యావాచనము,ఋత్విక వరణము, దేవతలకు మంటప ఆహ్వానము, సర్వతో భద్రమండలం,వాస్తు మండలం,నవగ్రహ మండలం,ఆహ్వానము, స్థాపణము,పూజనం, అగ్నిమంథనం,విగ్రహాలకు ధాన్యాధివాసం,నవగ్రహ హెూమం,జలది వాసం,తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించి మహాహారతి ఇచ్చి తీర్థప్రసాదాల వితరణ చేయడం జరిగింది.

# ప్రజల గుమ్మం వద్దకు న్యాయసేవను తీసుకెళ్లాలి

(మొదటి పేజి తరువాయి)

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..మెదక్ జిల్లాలో అల్లాదుర్గం మండల కేంద్రంలో నూతన సివిల్ కోర్టును ప్రారంభోత్సవానికి,మెదక్ జిల్లా జడ్జి శ్రీ: గౌబీ లక్మి శారద, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి విజయ సేనా రెడ్డి అర్చకులు వేదమంత్రాలతో వరి వట్టం కట్టి పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వదించారు. కోర్ట్ కాంప్లెక్స్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు.



అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. కోర్టు కాంప్లెక్స్ లో అర్చకులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి. పాల్గొన్నారు. అనంతరం రీటా లాల్ చంద్ న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. నూతన కోర్టు కాంప్లెక్స్ లో హైకోర్టు న్యాయమూర్తి విజయసేనా రెడ్డి ఆధ్వర్యంలో రీ టా లాల్ చంద్ న్యాయమూర్తిగా కోర్టు నిర్వహించారు. తదుపరి మెదక్ జిల్లా జడ్జి శ్రీ: గౌబీ లక్మి శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని హైకోర్టు జడ్జి విజయసేనా రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఈ ప్రాంత వాసులకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయస్థానం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రాంత వాసులకు శుభదినమైన రోజు అని అన్నారు . జీవితంలో పైకి రావాలంటే కక్షలు కార్పన్యాలతో రగిలిపోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణం అలవర్చుకోవాలని హితవు పలికారు. మెదక్ జిల్లా శంకరంపేట మండలం మా నాయనమ్మ తాతయ్య, ఈ ప్రాంత వాసులుగా నేను ఈ ప్రాంత వాసినే



మెదక్ జిల్లా అనుబంధం చాలా గొప్పదని గర్వంగా చెప్పారు.నూతన సివిల్ కోర్టును ప్రారంభించుకోవడం వల్ల రేగోడు, శంకరంపేట్, అల్లాదుర్ ఈ ప్రాంత వాసులకు, పేద ప్రజలకు సత్వర న్యాయం దొరుకుతుందని అన్నారు. కొత్త చట్టాలు రావడం ప్రజలకు చాలా మంచిదని వివరించారు.సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ ప్రకారం మెయింటెనెన్స్, కేసులు త్వరగా పరిష్కారం చేయాలని. చైల్డ్ కస్టడీ, విడాకులు, క్రిమినల్ సంబంధించిన కేసులు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. ఈరోజు చాలా సంతోషం కరమైన రోజు నా జీవితంలో మరిచిపోను రోజుగా గుర్తుంటుంది అన్నారు మార్పుతోనే సమాజం ముందుకు పోతుందని చట్టాలు పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సివిల్ కేసులు పరిష్కరించే విషయంలో లాయర్లు నిర్భయంగా చట్టంలోని నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు.ప్రజాస్వామ్యం ఉన్న రోజులు వివాదాలు ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంటాయని తద్వారా కేసులు నమోదు అయినప్పుడు లాయర్లు ఉంటారు పరిష్కారానికి కోర్టులు కూడా ఉంటాయన్నారు. జిల్లాలో లీగల్ సర్వీస్ అథారిటీ విజయపథంలో ముందుకు పోతుందని తెలిపారు.అనంతరం మెదక్, నర్సాపూర్, జోగిపేట సంగారెడ్డి నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమొంటోలు శాలువాలతో హైకోర్టు జడ్జి విజయసేనా రెడ్డి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి బాలయ్య , శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి. రవి గౌడ్ జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ రెవిన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో మంచి లాభాలు

## ఆయిల్ పామ్ పంటలపై రైతులకు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేజర్ న్యూస్ ,నంగునూర్: ఆయిల్ పామ్ సాగులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో నిర్మిస్తున్న ఆయిల్ పామ్ కర్మగార ఆవరణలో శనివారం రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు లాభాలు చేకూర్చే ఆయిల్ పామ్ తోటల రైతుల కోసం రూ 300 కోట్ల రూపాయలతో ఆయిల్ ఫాం కర్మాగారం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇందులో క్రూడ్ ఇక్కడి కర్మాగారంలో పామ్ ఆయిల్, కర్నల్ పామ్ ఆయిల్ ప్లాంట్ లలో ఆయిల్ తయారవుతుందన్నారు. ఈ కర్మాగారానికి రంగనాయక సాగర్ నుంచి నీటిని నిలువ చేసుకోవడానికి ఒక పాండ్ నిర్మించామని ఇందులో ఎలాంటి వేస్ట్ పదార్థాలు ఉండదు క్లీన్ ప్లాంట్ గా, క్వాలిటీతో కూడిన ఆయిల్ ను ఈ కర్మాగారం అందజేయడం జరుగుతుందని వివరించారు. రైతుల అభ్యర్థన మేరకు తప్పనిసరిగా అగ్రికల్చర్ , హార్టికల్చర్ అధికారులు, ఆయా రైతుల ఆయిల్ పామ్ క్షేత్రాలను సందర్శించి రైతులకు ఉన్న సమస్యలను నివృత్తి చేయాల్సిందిగా ఆదేశించారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులకు సైతం ఆయిల్ ఫామ్ సాగు విషయంలో వివిద దశల గురించి అన్ని విధాల ట్రైనింగ్ ఇచ్చి జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో సాగు చేసే విధానంలో రైతులకు అర్థమయ్యే విధంగా పాంప్లెట్లను తయారు చేసి ఇస్తామన్నారు. రైతులకు ఎలాంటి సమస్య రాకుండా అధికారులు అందుబాటులో ఉండేవిదంగా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే రైతుల ఎరువులకు సంబంధించి చుట్టూ ఉన్న ఫర్టిలైజర్ షాపులలో ఆయిల్ ఫామ్ సంబంధించి ఎరువులు లభించడం లేదని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీగ రాష్ట్రస్థాయి అధికారులతో సంప్రదింపులు జరిపి తప్పకుండా సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. అడవి పందుల బెడద నివారణకు సోలార్ ఫెన్సింగ్ అనేది ఖర్చుతో కూడుకున్నదని అవసరం బట్టి ఆయా రైతుల వివరాలను తీసుకుని సోలార్ ఫెన్సింగ్ కోసం ప్రభుత్వానికి ప్రపోజల్ పంపుతానని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలకు సంబంధించి మునగ, కూరగాయలు, పండ్లు పండించడానికి కావలసిన సబ్సిడీలను, ఈజీఎస్ లో, డ్రిప్పు సరఫరా విషయంలో కమ్యూనిటీ వారిగా పూర్తిగా అవగాహన కల్పించేందుకు రైతు వేదికల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కొత్తగా ఆసక్తి ఉన్న రైతులకు నమ్మకం కలగడానికి ఇదివరకే దిగుబడితో లాభార్జన పొందుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను విజిట్ చేయాలని సమంత శాఖ అధికారులు ఆదేశించారు. దేశంలో సుమారు రూ 80 వేల కోట్ల ఆయిల్ దిగమతి చేసుకుంటున్నామని ఆయిల్ పామ్ సాగు పెద్ద ఎత్తున చేపడితే దిగుమతి తగ్గుతదని అలాగే ప్రస్తుతం టన్ను గేలకీ రూ17,043 వేలుఉందని తెలిపారు. ఉపాదామి పథకం ద్వారా రైతులకు మెయింటెనెన్స్ అమౌంట్, ఇతర సబ్సిడీ అమౌంట్ అన్నిటిని వివరాలు తిసుకుని తప్పనిసరి గా అందరికి చేరేలా చర్యలు తీసుకుంటమని కలెక్టర్ తెలిపారు.

**శాస్త్రవేత్తలచే అవగాహన..** అంతకుముందు జిల్లా ఉద్యానవన శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సు లో ఆయిల్ పాం సాగు పై రైతులకు అవగాహన కల్పించడానికి ఆయా యూనివర్సిటీల నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు సుబ్బారావు, రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆయిల్ ఫామ్ మొదటి దశ నుండి ఎరువుల వాడకం, చీడపీడల నుంచి నివారణ, నీటి శాతం, దున్నే విధానంపై క్లుప్తంగా రైతులకు వివరించారు. ఆయిల్ పాం సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలు, సమస్యలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాధిక, శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు ఆయిల్ ఫామ్ సాగు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇసుక పాయ తండాకు చెందిన నునావత్ నెహ్రు ప్రమాదవశాత్తు మరణించడంతో అతని భార్య నునావత్ నాగమణికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి BRS పార్టీ అధ్యక్షులు కేసిఆర్ గారు ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల చెక్కును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి శనివారం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాటి పథకం ఏ రాజకీయ పార్టీలో లేదు అన్నారు. మన పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారు పార్టీలోని ఏ కార్యకర్త అయిన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకం ద్వారా మన నియోజకవర్గంలో అనేకమంది కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. వారితోపాటు తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, తాజా మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు యాదుల, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి ముజామిల్, మాజీ సర్పంచ్ గోపాల్, మాజీ ఉపసర్పంచ్ రమేష్, నాయకులు మాణిక్ రెడ్డి, గోపాల్,తదితరులు ఉన్నారు.

## ఉమా సంగమేశ్వర ఆలయంలో రుద్ర పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : కొప్పుల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో తొగుట పిఠాధిపతి మాధవానంద స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శత రుద్ర పూజ యాగము లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు ప్రసాదాలు స్వీకరించారు వారితోపాటు ఆలయ కమిటీ చైర్మన్ బాపు సెట్,తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ దత్తు, నాయకులు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉ న్నారు.

## ఆదర్శ పాఠశాల పనితీరుపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం



పెద్ద శంకరంపేట మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.

పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ : పెద్ద శంకరం పేటలోని ఆదర్శ పాఠశాల పనితీరుపై విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన వసతులు కల్పించడం లేదని ఉపాధ్యాయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. పాఠశాలలో సరైన కనీస వసతులు కల్పించకపోవడం పట్ల ... తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయకపోవడంపై తీవ్రంగా మండిపడ్డారు.. విద్యార్థులకు సరైన నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం లేదని.. మధ్యాహ్న భోజనంలో పుచ్చు కూరగాయలు తెచ్చి పిల్లలకు పెడుతూ ఉన్నారని ఆరోపించారు.. పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగ్గా పెట్టకపోవడంతో విద్యార్థులు ఇంటి నుంచి టిఫిన్ బాక్సులు వాటర్ బాటిల్స్ తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు.. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మోడల్ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీలత ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి

## తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి

**- కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో మహా రుద్రాభిషేకం .. లక్ష పుష్పార్చన - ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో మాట్లాడుతున్న మాధవానంద సరస్వతి స్వామి..

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం.. స్వామివారికి లక్ష పుష్పార్చన.. ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి.. మానవసేవయే మాధవ సేవ అని తోటి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు.. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వేద బ్రాహ్మణ పండితులు.. అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.. డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి.. జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం మచ్చేందర్.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. దత్తు శంకరయ్య ఆలయ కమిటీ బాధ్యులు తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువలో కోర్టు సేవలు

**-పేదల సమస్యల్ని వేగంగా పరిష్కరించాలి. -మార్పులతోనే సమాజం మరింత ముందుకు -మెదక్ జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉంది. -అల్లాదుర్గం కోర్టు ప్రారంభోత్సవంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్సేన్రెడ్డి.**

అల్లాదుర్గం,మేజర్న్యూస్: పేదల కోర్టు సమస్యలను వేగంగా పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్సేన్రెడ్డి అన్నారు. అవసరమైతేనే కోర్టులకు రావాలని, కావాలని సమస్యల్ని సృష్టించి రావొద్దని అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం అల్లాదుర్గంలో కొత్తగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి, ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు సముదాయాన్ని హైకోర్టు న్యాయమూర్తి విజయ్సేన్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఈ ప్రాంతానికి కొత్తగా కోర్టు






రావడం అభినందనీయమని అన్నారు. మెదక్ జిల్లాతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. సమాజంలో మార్పులు చాలా అవసరమని, మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు వస్తేనే అభివృద్ధి దిశగా అడుగులు పడుతాయని అన్నారు. కొత్త చట్టాలు వస్తే సమాజశ్రేయస్సు కోసమేనని చెప్పారు. పోలీసులు, న్యాయవాధులు ఇద్దరు కీలకమేనని, ఒకరు న్యాయం కోసం పోరాడితే మరొకరు పక్కా సాక్ష్యాలతో శిక్షలు పడేలా చేస్తారని అన్నారు. మెయింటెనెన్స్, విడాకులు, క్రిమినల్ కేసులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. పేదలకు ప్రతీ వాయిదా కీలకమేనని ఎక్కువ వాయిదాలకు రాకుండా ఉండేలా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రిటా లాల్ చంద్ బాధ్యతల స్వీకరణ

అల్లాదుర్గం తొలి న్యాయమూర్తిగా రిటాలాల్ చంద్ సేవలందించనున్నారు. హైకోర్టు న్యాయమూర్తి విజయ్సేన్ రెడ్డి, మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద, ఉన్నతాధికారుల సమక్షంలో ఆమె బాధ్యతల్ని స్వీకరించారు. అల్లాదుర్గం మండలంలో పాటు రేగోడు, పెద్ద శంకరంపేట, టేక్మాల్ మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. అనంతరం మెదక్, నర్సాపూర్, జోగిపేట, సంగారెడ్డి, నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద, సిద్దిపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి, జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్, ఎస్పీ ఉదయ్కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

# మాదిగలు పారిశ్రామిక రంగం లో అభివృద్ధి చెందాలి యం ఐ సి సీ ఐ ప్రెసిడెంట్

## సుంచు రాజ్ కుమార్




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ శనివారం నాడు సంగారెడ్డి లో జరిగిన జిల్లా స్థాయి పారిశ్రామిక అవగాహన సదస్సు లో ఎంఐసిసిఐ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్ మాట్లాడుతూ మాదిగలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి అని ఆర్థికంగా ఎంతో వెనకబడివున్నా మాదిగలు ఎం ఐ సి సి ఐ సంస్థను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలి అని తెలిపారు సమావేశం లో జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ దళిత గిరిజనులు పరిశ్రమలు స్థాపించుటకు జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయం తీసుకోవాలి అని కోరారు ఎస్సీ కార్పొరేషన్ ఎక్స్యూటివ్ డైరెక్టర్ రామ చారీ మాట్లాడుతూ కార్పొరేషన్ లోన్స్ తీసుకొనుటకు తమను సంప్రదించాలి అని తెలిపారు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమ్మెస్ ఎం ఇ యూసుఫ్ గూడా హైదరాబాద్ నుండి కోటేశ్వర రావు వివిధ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి సవివరంగా వివరించారు ఈయొక్క కార్యక్రమం లో ఎంఐసిసిఐ ప్రధాన కార్యదర్శి బక్క నరసింహ, కోశాధికారి ఉట్కురి సత్యేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు అవునూరి సుధాకర్, పొట్ట మాధవి ఆర్గనైజేషన్ సెక్రటరీ కక్కెరావాడ శ్రీనివాస్, ఎస్క్యూటివ్ మెంబెర్స్ భాస్కర్, గుమ్మడి సతీష్, జానోళ్ళ అనిల్ కుమార్, ఒగ్గు నగేష్ మరియు సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు ఇమ్మయ్య, రాయకోటి నరసింహ, సమ్మయ్య వివిధ రంగాలకు చెందిన మాదిగ పారిశ్రామికవేత్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

### పేద కుటుంబానికి కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన క్రైస్తవ సోదరుడు అనిల్ (30) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు. నిరుపేద కుటుంబం కావడంతో కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డిని కలిసి సాయం అందించాలని కోరారు. ఆనంద్ కృష్ణారెడ్డి పెద్ద మనసుతో స్పందించి అంత్యక్రియల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కుల మతాలతో సంబంధం లేకుండా కష్టాల్లో ఉన్న వారికి సహాయం అందించడమే నిజమైన మానత్వమని ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధికి కృషి

**మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి అన్నారు.శనివారం మున్సిపాలిటీలోని 7వ వార్డులలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. వార్డులో 50 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ సాధారణ నిధులతో వార్డుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, కౌన్సిలర్ సతీష్, ఏఈ కిష్టయ్య వర్క్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ , నబి, శ్రీను, గణపతి, ఆయా కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండలం టి పి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని శనివారం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరాలాల్ ఎన్నికల అధికారి పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు సంగయ్య వారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.. పెద్ద శంకరంపేట మండలం టి పి టి ఎఫ్ సంఘం అధ్యక్షులుగా టీ మారుతి.. ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అబ్దుల్ షమీ.. ఉపాధ్యక్షులుగా బీతయ్య సుగుణమని.. సాయిబాబా.. కార్యదర్శులుగా భార్గవ్ రాధిక మౌనిక.. జిల్లా కౌన్సిలర్ గా విజయ్ కుమార్.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎం సంగమేశ్వర్ రాజేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు....

## హైకోర్టు న్యాయవాది గద్దగూటి ఎట్టయ్యకు మహాత్మ గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ హైకోర్టు న్యాయవాది, సంఘ సేవకులు గద్దగూటి ఎట్టయ్యకు మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 20 24 ను ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ,శాంతి, మతసామరస్యం, జాతీయ సమైక్యత ,ఉచిత న్యాయ శిబిరాలు గత 15 సంవత్సరాలుగా నిర్విరామంగా నిర్వహిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎన్నిక చేసినట్టు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలోని న్యాయ కళాశాల నుండి ఎల్ఎల్బి, ఎల్ఎల్ఎం పట్టా పొందారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో 104 లో వైద్య సేవలు అందించారు .సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ కంపెనీ, వినియోగదారుల ఫోరం ,లేబర్ కోర్టు బ్యాంక్ మరియు హైకోర్టులో ఎంతో సేవలు అందిస్తున్నారు. యువకులకు మహిళలకు వారి హక్కుల పట్ల ఎన్నో ఉచిత శిబిరాలు నిర్వహించి వాళ్లకు అవగాహన కలిగించారు. ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థలకు పానెల్ అడ్వకేట్ గా వివరిస్తున్నారు . 22న ఉదయం 10 గంటలకు అబిడ్స్, బొగ్గులకుంట లోని సారస్వత పరిషత్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ జయంతి మరియు అంతర్జాతీయ అహింస దినోత్సవం ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డు బహుకరిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ , మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్ ,పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ .ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బుగ్గారవు దయానంద్, హైకోర్టు న్యాయమూర్తి విశ్రాంతి జస్టిస్ .బి. చంద్రకుమార్ , తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సుప్రీంకోర్టు న్యాయవాది డి ఎల్ పాండు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

## కసుమర్తి కృష్ణయ్య షార్ట్ ఫిల్మ్‌లకు రెండు ఇంటర్నేషనల్ అవార్డులు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః కసుకుర్తి కృష్ణయ్య నిర్మించిన రెండు షార్ట్ ఫిల్మ్‌కు రెండు ఇంటర్నేషినల్ అవార్డులు దక్కాయి. 'ఇట్లు మీ నాయన' షార్టు ఫిల్మ్ నిర్మించి,దర్శకత్వం వహించి ,నటించిన కళారత్న కసుకుర్తి కృష్ణయ్య 'ది బెస్ట్ యాక్టర్' అవార్డును పొందారు .తానే నిర్మించిన మరో చిత్రం 'దొరలగడి' షార్ట్ ఫిల్మ్‌కు 'ది బెస్ట్ విలన్' అవార్డును పొందారు. భువనేశ్వర్‌లో జరిగిన 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఒడిశా' లో ఈ అవార్డులను కృష్ణయ్య అందుకున్నారు.తనకు ఈ పురస్కారం రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఒకే వేదికపై రెండు అవార్డులు అందుకోవడం మన తెలంగాణకు గర్వకారణమని అన్నారు. తన సొంతనిర్మాణసంస్థ కే.డీ.ఎస్.పీ ఎంటర్‌టైన్‌మెంట్స్ యూనిట్ సభ్యులను ఆయన అభినందనలు తెలిపారు. అవార్డుకు ఎంపిక చేసిన 'ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్'కు కసుకుర్తి కృష్ణయ్య కృతజ్ఞతలు తెలిపారు. 'ఇట్లు మీ నాయన' చిత్రంలో దారితప్పిన కుమారుడిని చక్కదిద్దిన తండ్రి కథ డాక్యుమెంటరీగా నిర్మించారు. 'దొరలగడి'చిత్రంలో



అంబేద్కర్‌రూపొందించిన రాజ్యాంగ ఆదర్శాలకు అనుగుణంగా పాలన ఉండాలని గడీల పాలనకు కాలం చెల్లింద నే సందేశంతో 'దొరలగడి'షార్ట్ ఫిల్మ్ రూపొందింది. ఈమేరకు కసుకుర్తి కృష్ణయ్య ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి : కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయం అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన లో నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ, నిరసన కార్యక్ర మంలో మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి ఈ నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..అమ్మవారి ఆలయంలోకి చొరబడిన ఓ దుండగుడు చేసిన అపచారంతో హిందువులు మనోభా వాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలు, విగ్రహాల ధ్వంసం జరుగుతున్న ఉదంతాలు ఒక్కొక్కటి గా వెలుగులోకి వస్తున్నా కనీసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గు చేటని ఆమె విమర్శించారు.ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా ఇకనైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు.

## ఈఎన్‌టీ శస్త్రచికిత్స నిపుణుల నైపుణ్యం అసాధారణం

### తెలంగాణ గవర్నర్‌జిష్ణు దేవ్ వర్మ - సౌత్ జోన్ ఈఎన్‌టీ సర్జన్స్ కాన్ఫరెన్స్ ప్రారంభం

హైదరాబాద్, 18 అక్టోబర్ 2024: ఈఎన్‌టీ శస్త్రచికిత్స నిపుణుల నైపుణ్యం అసాధారణమని, ఇది విద్యాపరమైన ప్రయత్నం మాత్రమే కాదని, ఈ వేదిక అత్యున్నత విజ్ఞాన వేడుకని తెలంగాణ గవర్నర్‌జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. ఈఎన్‌టీలో అధునాతన పురోగతులపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన సౌత్ జోన్ ఈఎన్‌టీ సర్జన్స్ కాన్ఫరెన్స్ 2024ను ఆలంకృత రిసార్ట్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్స్ తెలంగాణలో 9వది, సౌత్ జోన్లో 19వది. ప్రకృతి, సంస్కృతి, సైన్స్ అండ్ టెక్నాలజీ కలిసే 'బేసిక్స్ అండ్ బియాండ్' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ ది అసోసియేషన్ ఆఫ్ ఓటోలరింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా సౌత్ జోన్ (ఏఓఐ ఎస్ జెడ్) ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ ఈవెంట్ మూడు రోజుల్ పాటు జరగనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు సహకారం, భాగస్వామ్య అభ్యాస స్ఫూర్తిని పెంపొందించనుందని తెలిపారు. చెవి, ముక్కు, గొంతు స్పెషాలిటీల సంరక్షణ అభివృద్ధికి అంకితమైన నిపుణుల నిబద్ధతకు సంతోషిస్తున్నానని తెలిపారు. ఈఎన్‌టీ విపరీతమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఈఎన్‌టీ శస్త్రచికిత్స నిపుణుల సామర్థ్యానికి గుర్తింపు లభించిందన్నారు. ఇప్పుడు న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, తల, మెడ శస్త్రచికిత్స వంటి సూపర్ స్పెషాలిటీలలో పని చేయడానికి అనుమతిస్తున్నారని తెలిపారు. ఈ అభివృద్ధి కేవలం వైద్య పురోగతిని మాత్రమే కాకుండా, ఈ రంగంలోని నిపుణులు తమ వృత్తిలో చూపే నిబద్ధతకు, నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. హైదరాబాద్ ముఖ్యమైన వైద్య కేంద్రంగా మారిందన్నారు. భారతదేశం నుంచి మాత్రమే కాకుండా విదేశాల నుంచి కూడా రోగులను ఆకర్షిస్తుందన్నారు. ప్రత్యేకంగా ఈ



నగరానికి ఈశాన్య రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున రోగులు వస్తున్నారని తెలిపారు. ఈ సదస్సుకు దక్షిణాది రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి అధ్యాపకులు రావడం ఆలోచనల మార్పిడికి ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. చెవి ద్వారా శబ్దం, ముక్కు ద్వారా సుగంధ మార్గం, గొంతు ద్వారా మాట వ్యక్తమవుతుందని ఒక సంస్కృత శ్లోకాన్ని ఉటంకించారు. ఈ మూడూ జీవితం సారాంశం అన్నారు. ఈ కాన్ఫరెన్స్ కేవలం విద్యాపరమైన ప్రయత్నం మాత్రమే కాదని, అత్యున్నత విజ్ఞానం వేడుక అని తెలిపారు. సున్నితమైన భాగాలతో పని చేసే ఈఎన్‌టీ నిపుణులు కేవలం శస్త్ర వైద్యులు మాత్రమే కాదని, మన ఇంద్రియాల జీవన నాణ్యతను కాపాడేవారన్నారు. వారానికి ఒకరోజు మీ సేవలను ఉచితంగా అందించడం ద్వారా ఉన్నతమైన వృత్తి నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరమైన వారికి అందుబాటులో ఉండేలా ధరలను గణనీయంగా తగ్గించాలన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్–1లో జరుగుతున్న ఓపెన్‌జిమ్ పనులను, విజయపురం కాలనీ ఫేస్–1 శ్రీషిరిడి సాయిబాబా దేవాలయం వద్ద నుంచి జరుగుతున్న సిసి రోడ్డు పనులను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వేసిన రోడ్డు నాలుగు కాలాల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులకు సూచించారు.



ఆల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో అన్న ప్రసాద వితరణ. కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని , వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేసిన అనంతరం దేవస్థానం వారు శుభ శనివారం ను పురస్కరించుకొని నిర్వహించిన అన్నదానం కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



ఆల్వాల్, సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మైనం పల్లి. ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్, మచ్చబొల్లారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్. హెచ్. ఆర్. కాలనీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి తన జన్మదిన వేడుకలను శనివారం కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభి లాషుల మధ్య జరుపుకున్నారు. ఈ వేడుకలకు మల్కాజ్గిరి మాజీ శాసన సభ్యులు ,కాంగ్రెస్ నాయకులు మైనం పల్లి హన్మంతా రావు హాజర





లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్నగర్ బ్రాఎందం బోరబండలోని నాట్కో జూనియర్ కళాశాలలో వ్యక్తిగత పరిశుభ్రత, క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో డా. బిందు,మహాలక్ష్మి (హెడ్ మిస్ట్రెస్),లయన్ డా. పి. ప్రఫుల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జుబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**

# న్యూరోనర్చర్ పై తల్లిదండ్రులకు ఉచిత హోమ్ సపోర్ట్ ఫోకస్

Ananya

మాదాపూర్ మేజర్ న్యూస్ : హైదరాబాద్కు చెందిన అనన్య చైల్డ్ డెవలప్మెంట్ ,ఎర్లీ ఇంటర్వెన్షన్ క్లినిక్, యూకే కు చెందిన ప్రముఖ పీడియాట్రిక్ ఆక్యుపేషనల్ థెరపిస్ట్ సియాన్ విల్సన్తో కలిసి, పిల్లలు కుటుంబాల కోసం క్లినికల్ థెరపీ మరియు ఇంటి వాతావరణం మధ్య అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో న్యూరోనార్చర్ అనే ఉచిత హోమ్ సపోర్ట్ ఫోకస్ గ్రూప్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. న్యూరో నర్చర్ ప్రోగ్రామ్ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల తల్లిదండ్రులకు మద్దతు ఇస్తుంది. మాదాపూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో అనన్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను స్థాపించిన నగరంలో ప్రముఖ ఆటిజం నిపుణురాలు మాధవి ఆదిమూలం మాట్లాడుతూ న్యూరోనర్చర్ ఫోకస్ గ్రూప్, పిల్లల-కేంద్రీకృత విధానంతో వ్యవహరిస్తుంది, ప్రతి బిడ్డ యొక్క ప్రత్యేక అవసరాలపై లోతైన అవగాహనతో అత్యాధునిక, సాక్ష్యం-ఆధారిత చికిత్సలను మిళితం చేస్తుంది. న్యూరోనర్చర్, తల్లితండ్రులకు ప్రత్యేక అవసరాల పిల్లల ఎదుగుదల మరియు సామర్థ్యానికి మద్దతుగా స్పష్టత, దిశ వ్యక్తిగతీకరించిన రోడ్మ్యాప్ను అందిస్తుంది. ఆక్యుపేషనల్ థెరపీ, సెన్సరీ ఇంటిగ్రేషన్, స్పీచ్ థెరపీ, రొటీన్ మెయింటెనెన్స్, రియల్ లైఫ్ అప్లికేషన్ ఆఫ్ స్కిల్స్, పేరెంట్ ఎడ్యుకేషన్ ఆన్ ఆటిజం అండ్ థెరపీ, సోషల్ ఇంటరాక్షన్ మరియు పీర్ ప్లేపై తల్లిదండ్రులకు శిక్షణ మద్దతు అందించబడుతుంది. తల్లిదండ్రుల కోసం వరా ప్ల మరియు శిక్షణ, గృహ-ఆధారిత ఇంద్రియ వ్యూహాలు, ఇంటి వద్ద పేరెంట్ సపోర్ట్ నెట్వర్క్లు, గృహ సందర్శనలు పరిశీలనలతో కూడిన టైలర్డ్ ప్రోగ్రామ్లు కూడా ఈ ప్రోగ్రామ్లో భాగం, ఆటిజం, ఎడిహెచ్డి, డెవలప్మెంటల్ డిలేస్, లెర్నింగ్ డిజేబిలిటీస్, ఎమోషనల్ , ఇంటెలెక్చువల్ డిజార్డర్స్, స్పీచ్ ,లాంగ్వేజ్, బిహేవియర్ ,వృత్తి మొదలైనవాటిలో పిల్లలకు మద్దతు ఇస్తుంది. పిల్లలు, యుక్తవయస్కులు మరియు వారి కుటుంబాలతో పని చేయడంలో ప్రత్యేకత కలిగి ఉన్నారు. సియాన్ సెన్సరీ ఇంటిగ్రేషన్, కాగ్నిటివ్ ఎడ్యుకేషన్, సోషల్ కోచింగ్ మరియు ఆటిజంలో క్లినికల్ స్పెషలిస్టో అధునాతన అభ్యాసకులు.ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు అదనపు మద్దతు అవసరమైనప్పుడు తల్లిదండ్రులు ఎదుర్కొనే ఆందోళనలు మరియు అనిశ్చితులను మేము సన్నిహితంగా అర్థం చేసుకున్నాము, కుటుంబాలు చేసే ఈ ప్రత్యేక ప్రయాణాన్ని శక్తివంతంగా నావిగేట్ చేయడానికి మరియు సన్నద్ధమయ్యాయని భావించే స్థలాన్ని సృష్టించడం మా లక్ష్యం. సియాన్ను హైదరాబాద్కు తీసుకురావడం ఈ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, ఇక్కడే హైదరాబాద్లో తల్లిదండ్రులకు ప్రపంచ స్థాయి నైపుణ్యం మరియు తాజా దృక్పథాలను అందిస్తోంది. న్యూరోనర్చర్ క్లినికల్ థెరపీ మరియు ఇంటి వాతావరణం మధ్య అంతరాన్ని తగ్గించడం, తల్లితండ్రులకు పిల్లల ప్రత్యేక అవసరాలను మెరుగ్గా నిర్వహించడానికి మరియు రోజువారీ జీవితంలో వారి అభివృద్ధిని సులభతరం చేయడానికి తల్లిదండ్రులను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. న్యూరోనార్చర్, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల తల్లిదండ్రులకు మద్దతు ఇవ్వడానికి ఏర్పాటైన ఉచిత హోమ్ సపోర్ట్ ఫోకస్ గ్రూప్. అవసరం ఉన్న తల్లితండ్రులు దేశంలో ఎక్కడి నుండి అయినా ఇందులో పాల్గొనవచ్చు ఈ ఉచిత హోమ్ సపోర్ట్ గ్రూప్ లో పాల్గొనుటకు సమాచారం కోసం +919848513192 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమం 30 సంవత్సరాల అనుభవంతో, యూకె కు చెందిన డాక్టర్ సియాన్ విల్సన్ ఒక అనుభవజ్ఞుడైన పీడియాట్రిక్ ఆక్యుపేషనల్ థెరపిస్ట్ (ఓటి) సియాన్ వీడియో కాల్స్ ద్వారా ఈ ఫోకస్ గ్రూప్లో పాల్గొంటారు ఈ సందర్భంగా న్యూరోనర్చర్ గురించి సియాన్ మాట్లాడుతూ న్యూరోనర్చర్ తల్లిదండ్రులు చెప్పేది వినడం - నిజంగా వినడం ద్వారా ప్రారంభమవుతుంది. ఇది వారి ఆందోళనలను మాత్రమే కాకుండా, వారి ఆశలు, వారి పిల్లల కోసం వారి కలలు మరియు భవిష్యత్తు కోసం వారి దృక్పథాన్ని కూడా అర్థం చేసుకోవడం. ఇది పిల్లల ప్రాథమిక సంరక్షకునిగా వారి నైపుణ్యాన్ని విశ్వసించడం గురించి శ్రద్ధ చూపుతుంది అన్నారు.

# ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వృత్తి విద్య కోర్సులు ప్రాధాన్యాత పెరిగింది



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వృత్తి విద్య కోర్సులు ప్రాధాన్యాత పెరుగుతుందని తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ కార్యదర్శి పుల్లయ్య అన్నారు. పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా రాబోయే రోజుల్లో ఇలాంటి వృత్తిలపై ప్రేరణ పొందుతరన్నారు. అంతర్జాతీయ చెఫ్ డే పురస్కారించుకొని హైదరాబాద్ బేగంపేటలోని సీఏఐ కలనరీ లో చెఫ్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్యతో పాటు సీఏఐ అకాడమీ విభాగం అధిపతి చెఫ్ అక్షయ్ కులకర్ణి, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 80 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఫైవ్ స్టార్ భోజనం ఏర్పాటు చేశారు. చెఫ్ డే సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రుచికరమైన, స్వచ్ఛమైన ఆహారం అందించడం సంతోషకమని కళాశాల నిర్వహకులను పుల్లయ్య అభినందించారు. రుచినిచ్చే భోజనాన్ని అందించడంతో పాటు, బ్రాండ్ సిఏఐ ప్రాణాలను రక్షించే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రతీ ఏడాది అక్టోబర్ 20 తేదీ అంతర్జాతీయ చెఫ్స్ డే నిర్వహించడం అనవాతీగా వస్తుందని చెఫ్ అక్షయ్ కులకర్ణి అన్నారు. ఈ ఏడాది గ్రోయింగ్ గ్రేట్ చెఫ్స్ గా వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ చెఫ్స్ సొసైటీస్ ప్రకటించినట్లు ఆయన చెప్పారు.

# వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలి

**మద్యం సేవించి వాహనాలు నడిపితే**

**జైలు శిక్ష తప్పదు**

**వాహనదారులు నిబంధనలు**

**పాటించకపోతే చర్యలు తప్పవు**

**కూకట్ పల్లి ట్రాఫిక్**

**ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని కూకట్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ అన్నారు. సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం మానవ తప్పిదాల వలనే ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రజలు తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడపాలని అన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి, అభంశుభం తెలియని తమ పిల్లలకు తీరనివ్యధను మిగల్చవద్దని అన్నారు. వాహనం నడిపే వ్యక్తులు తమ తమ కుటుంబ సబ్యులను గుర్తుపెట్టుకుని వాహనాలు నడపాలని, కుటుంబ సభ్యుల పట్ల ప్రేమాభిమా నాలు, బాధ్య త ఉన్న ప్రతి ఒక్కరు ఇటువంటి తప్పులు చేయకుండా కుటుంబ పెద్దగా క్రమశిక్షణ తో ఉండాలని సూచించారు. అదేవిధంగా అతివేగం గా సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటివి చేయకుండా, క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించాలని అన్నారు. చిన్నపిల్లలకు మైనార్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని,



మైనర్లకు వాహనాలు ఇస్తే నడిపిన వారిపై, వాహనం ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని అన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్



ముషీరాబాద్ నియోజకవర్గం లోని గాంధీనగర్ డివిజన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీనగర్ ముషీరాబాద్, అడిక్మెట్ డివిజన్లో లబ్ధిదారులకు దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండ్ 3,55000 విలువ గల చెక్కులను చెక్కులను అందజేస్తున్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ అడిక్మెట్ కార్యదర్శి సురేందర్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ముఠా నరేష్, శ్యాంసుందర్ చిట్టి, అస్లం, ముచ్చకుర్తి ప్రభాకర్, రాంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ముదిరాజ్, మాధవ్, శ్రీధర్ చారి,ఆకుల శ్రీనివాస్, పాశం రవి,రాజ్ కుమార్, శివ యాదవ్, బలవంత రాజ్,విటల్, తదితరులు పాల్గొన్నారు

: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# అందరి సహకారంతో శరవేగంగా అభివృద్ధి పనులు

**కార్పొరేటర్ శ్రవణ్ కుమార్**



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజల సంపూర్ణ సహకారం ఉంటే శరవేగంగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరవపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు.శనివారం ఆయన,డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో 46లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా ప్రారంభించిన డ్రైనేజీ, సీసీ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నూతనంగా చేపట్టిన సీసీ రోడ్, డ్రైనేజీ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, త్వరితగతిన ఈ పనులు పూర్తి చేసి, స్థానిక ప్రజలకు అందు బాటులోకి తీసుకుని రావాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు స్థానిక ప్రజలు తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తూ, నాణ్యతతో పూర్తి అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇక్కడ డ్రైనేజీ పైప్ లైన్ పనులు పూర్తయితే,ఎంత పెద్ద వర్షం కరిసినా వరద నీటి ముంపు సమస్యలు తలెత్త బోవని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శ్రీదేవి,వినోద్, సాయిగౌడ్, విమలమ్మ, స్వరూప, మురళి గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.



ఆల్వాల్ వార్త : మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రొఫెసర్ కోదండరామ్ ను శనివారం ఆయన నివాసం లో కలిశారు. తన కూతురు వివాహానికి హాజరు కావాలని శుభలేఖను కోదండరామ్ కు అందించారు. ఎమ్. ఎల్. ఎ., మర్రి వెంట తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటోళ్ళ సురేందర్ రెడ్డి ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు నిర్వీర్యం

**- గజ్వేల్ లోని మాతా శిశు ఆస్పత్రిని సందర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి -గజ్వేల్ మాతా శిశు ఆస్పత్రిలో పూర్తి వైద్య సేవలు అందించాలి- మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వైద్య సేవలు నిర్వీర్యం అయ్యాయని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ మండి పడ్డారు. శనివారం మాతా శిశు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి వైద్యుల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం గజ్వేల్ లో అధునాతనంగా నిర్మించిన జిల్లా ఆసుపత్రులలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందక పేదలు చాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ ప్రజలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని స్పష్టం చేశారు. పదేళ్లలో జిల్లా స్థాయి దావఖానలను అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఘనత మాజీ సీఎం కెసిఆర్ దే అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల ప్రస్తుతం ప్రభుత్వ దవఖానలలో సరిపోయే మందులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు దొరకక ప్రజలు ప్రైవేటుగా కొనుక్కోవాల్సి వస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి బాలింతలకు కిట్లను కూడా పంపిణీ చేయడం లేదని, గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్లను గర్భిణీలకు అందించారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ విధానాల వల్ల సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ద్వారా ప్రభుత్వం ఆసుపత్రులలో 30% డెలివరీలు తగ్గాయని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు కబ్జాలకు పాల్పడుతూ సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే గజ్వేల్ నియోజకవర్గం లో గత కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన 170 కోట్ల రూపాయల నిధులను విడుదల డిమాండ్ చేశారు. గజ్వేల్ లో రూ.33 కోట్లతో మాత శిశు దవఖాన కెసిఆర్ నిర్మిస్తే కనీసం వాటిలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు సరియైన వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తుందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన పూర్తిస్థాయి మౌలిక వసతులను, హాస్పిటల్లో అవసరమయ్యే పరికరాలను పది రోజుల్లో ఏర్పాటు చేసి అన్ని సేవలు అందించాలని ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆసుపత్రి ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. అంతేకాకుండా మల్లన్న సాగర్ ముంపు గ్రామాలకు పెండింగ్ లో ఉన్న 448 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వంటేరు ప్రతాప్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, వైస్ చైర్మన్ జకియోద్దీన్, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, మార్కొంటీ కనకయ్య, బొగ్గుల చందు,మల్లేశం,ఆర్కే శ్రీనివాస్, నాయకులు అహ్మద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్లాటర్ హౌజ్ లోనే మేకలను,గొర్రెలను వదించాలి

**కమిషనర్ అశ్రిత్ కుమార్**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ శనివారం రోజున పర్యటించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు శుచికరమైన, నాణ్యమైన మాంసాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన స్లాటర్ హౌజ్ లో మాత్రమే మేకలను వదించాలని అన్నారు.డాక్టర్ లు ముద్ర వేసిన తర్వాతనే మాంసాన్ని మార్కెట్లో విక్రయించాలని మాంసం విక్రయదారులకు సూచించారు. సిద్దిపేట శివారులోని ఇర్కోడ్ వద్ద 2 ఎకరాల స్థలంలో మాంసం విక్రయదారుల కొరకు అధునిక సౌకర్యాలతో నిర్మించిన స్లాటర్ హౌజ్ లో మాత్రమే మేకలను వదించాలన్నారు. కబేళాకు సులభంగా వెళుటకు మంచి సీసీ రహదారులను వేయించటం జరిగిందని తెలిపారు. 1.20 లక్షల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ను, చుట్టూ ప్రహరీ, మరుగు దొడ్లు ఇలా అన్ని సౌకర్యాలు ఉన్నాయని మాంసం విక్రయదారులు స్లాటర్ హౌజ్ లో మాత్రమే మేకలను,గొర్రెలను వధించి డాక్టర్ లచే ముద్ర వేపించుకొని విక్రయించాలని సూచించారు. ఆధునిక పద్ధతిలో మాంసం వ్యర్థాలతో గ్యాస్ను ఉత్పత్తి చేసే ఇఫ్లూమెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ను ఏర్పాటుచేశామన్నారు.అధునిక పద్ధతుల్లో నిర్మించిన స్లాటర్ హౌస్లో మాంసంగా మార్చే ప్రక్రియ కోసం తుప్పు పట్టని స్టీల్ సామగ్రితో పాటు గోడలకు టైల్స్ను ఏర్పాటుచేశారు. మాంసాన్ని నిల్వ చేసేందుకు ప్రత్యేకంగా ఫ్రీజర్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## చేర్యాల డివిజన్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం జేఏసీ చైర్మన్ పరమేశ్వర్



చేర్యాల, మేజర్ న్యూస్: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని జేఏసీ చైర్మన్ పరమేశ్వర్ తెలిపారు. శనివారం రోజున చేర్యాల మండల కేంద్రంలో వాసవి గార్డెన్ లో ఏర్పాటు చేసిన చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ సమావేశానికి జేఏసీ వైస్ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి అధ్యక్షత వహించారు. 10ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత అస్తిత్వం కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా అనేక ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేర్యాల ప్రాంతాన్ని కుక్కలు చింపిన విస్తారు లాగా విడదీసి తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఈప్రాంత ఓట్లతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి డివిజన్ అంశాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా అన్యాయం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వ మోసాల వల్లే ఎంతో నష్టం జరిగిందన్నారు. చేర్యాల ప్రాంత అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. త్వరలో జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి తో కలిసి మంత్రులు, ముఖ్యమంత్రిని కలిసి మెమోరాండం సమ–ర్పస్తామని తెలిపారు. చేర్యాల ప్రాంతం కోసం అన్ని రాజకీయ పార్టీలు జేఏసీలో భాగస్వాములై కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ చైర్మన్ గా రామగళ్ల పరమేశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కామిడి జీవన్ రెడ్డి, అందె అశోక్, ఉడుముల భాస్కర్ రెడ్డి, అందె బీరయ్య, మల్లిగారి యాదగిరి, ఒగ్గు రాజు, ఆవుశర్ల యాదయ్య, బస్వగళ్ల సిద్దయ్య, గద్దల మహేందర్, గూడా రాజిరెడ్డి, దాసరి శ్రీకాంత్, భూమిగారి రాజేందర్, ఆడెపు నరేందర్, ఓరుగంటి శంకర్, అందె నాని బాబు, ఈరి భూమయ్య, పందిళ్ల నర్సయ్య, మ్యాక మల్లేశం, కరెడ్ల రఘుపతి రెడ్డి, వెంకటాద్రి, పాల లక్ష్మీనారాయణ, మిట్టపల్లి నర్సిరెడ్డి, చెరుకు రమణా రెడ్డి, సనాది భాస్కర్, రాగుల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, గూడ రాజిరెడ్డి, జిల్లా రాజేశం, వంగపల్లి శ్రీనివాస్, జంగిలి యాదగిరి, పోతుగంటి ప్రసాద్,అంబటి అంజయ్య, రామగళ్ల నరేష్, సుందరగిరి భాస్కర్, గూడెపు సుదర్శన్, మల్లిగారి నర్సింహులు, ఎగుర్ల ఎల్లయ్య, పచ్చిమడ్ల వెంకటయ్య, ఎదుల గణేష్,పోలోజు కుమార్, మల్లిగారి సూరయ్య, బండి శ్రీనివాస్ గౌడ్, రామగళ్ల అంజయ్య, సిద్దిరాం భద్రయ్య, ఒగ్గు తిరుపతి, రమేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పొన్నం వెంకటయ్య వయసు (58) తన రోజువారి వృత్తిరీత్యా తాటి చెట్లు ఎక్కి కళ్ళు గీస్తూ జీవనం సాగించేవాడని ఈ క్రమంలో చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న క్రమంలో ప్రమాదవశత్తు చెట్టు పైనుండి పడి కుడికాలు రెండుచోట్ల వీరికి ఎడమ కాలు వైపు నడుము భాగంలో ఎముక వీరికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బాధిత గీత కార్మికుడు పొన్నం వెంకటయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రోగులకు నాణ్యమైన సేవలందించాలి



అల్లాదుర్గం పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. అల్లాదుర్గం, మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంత ప్రజలకు వేగంగా నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు సూచించారు. అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్నీ వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భిణీ మహిళలకు సేవల్లో జాప్యం లేకుండా చూడాలని అన్నారు. ఇప్పటి వరకు ఎన్ని డెలివరీ లు చేశారు.. లక్ష్యం ఎంత అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య అధికారిని అశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు అండగా నిలవాలి

**నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్.పట్లోళ్ల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయ–ణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణ పాడిశెట్టి స్థాపించిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో అడగగానే మూడు (3) పాఠశాలలకు అవసరమైన కంప్యూటర్ ల్యాబ్ లను అందించినందుకు బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు ఇందుకు గాను నారాయణఖేడ్ నియోజకవర్గనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృష్ణ పాడి శెట్టి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఇలాంటి కార్యక్రమాలు చేసి పెద విద్యార్థులకు విద్య కు ఉపయోగపడుతున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాధవి ఫణి కుమార్ అడ్వర్టైజర్ మెరియన్ పాలి వ్యాపారవేత్త అమూల్య రెడ్డి మరియు బ్రైట్ సైడ్ ఫౌండేషన్ సభ్యులు కార్తీక్ కోరుకొండ సూర్య జిడ్డు, అభిలాష్ పెరుమాండ్లు వంశీ కంచం ఈశ్వర్ పినిగళ్ళ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు వివేకానంద హనుమాండ్లు జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

